ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్

పత్తాలేని నిరుద్యోగ భృతి

• మాటలకే పరిమితమైన కూటమి హామీ

• గత ప్రభుత్వంలోనూ నిరుద్యోగులకు అదే పరిస్థితి

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగులను అన్ని విధాలా ఆదుకుంటామని, నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల ముందు కూటమి హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి 17 నెలలు గడిచినా ఇప్పటికీ నిరుద్యోగ భృతి గురించి పట్టించుకోవడం లేదు. ఆ హామీ మాటలకే పరిమితమైంది. గత వైసిపి ప్రభుత్వం కూడా నిరుద్యోగులను ఏ మాత్రం పట్టించుకోలేదు. దీంతో ప్రభుత్వాలు మారుతున్నా వారి పరిస్థితి మాత్రం ఏ మాత్రం మారడం లేదు...

గత వైసిపి ప్రభుత్వం నిరుద్యోగులను ఏ మాత్రం పట్టించుకోలేదు. 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు హామీల వర్షం కురిపించింది. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, అప్పటి వరకూ నిరుద్యోగ వతి అందిస్తామని మేనిఫెస్టోలో సైతం పెట్టింది. ఇప్పటి ఒక్క అడుగూ ముందుకు ముందుకు పడలేదు. తాము అధికారంలోకి వస్తే నిరుద్యోగులను అన్నవిధాలా ఆదుకుంటామని కూటమి నేతలు ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 17 నెలలు పూర్తయినా ఇప్పటి వరకూ నిరుద్యోగ భృతి హామీ అమలు కాలేదు. దానికి తోడు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కూడా ఏమాత్రం కల్పించని పరిస్థితి నెలకొంది. ఉద్యోగాలు కల్పించకపోతే నెలకు రూ.మూడు వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పినా అది అమలు చేయలేదు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో మొత్తం దాదాపు 4 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. డిగ్రీ, ఆపైన చదువులు చదివిన వారే లక్షకు పైగా ఉన్నారు. జిల్లాలో కొత్తగా వచ్చిన పరిశ్రమలు సైతం పెద్దగా లేకుండా పోయాయి. కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న నెలకు రూ.3వేల నిరుద్యోగ భృతి ఎప్పుడిస్తారని నిరుద్యోగుల్లో తీవ్రమైన చర్చ సాగుతోంది. 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వం నిరుద్యోగులకు నెలకు రూ.రెండు వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చింది. ఐదేళ్లపాటు అమలు చేయకుండా ఎన్నికలకు మూడు నెలలు ముందు నిరుద్యోగ భృతి పేరుతో హడావిడి వేసింది. యువతలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం కావడంతో 2019 ఎన్నికల్లో టిడిపి ఘోర పరాజయం పాలైంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 14 అసెంబ్లీ స్థానాల్లో రెండు మాత్రమే గెలిచింది. ఎన్నికలకు ముందు ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీ సక్రమంగా అమలు చేయపోతే కూటమి సర్కారుకు కూడా గతంలో వైసిపికి పట్టిన గతే పడుతుందని యువజన సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు.

వర్క్‌ఫ్రం హోం సర్వే కథ అంతేనా..?

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సచివాలయ ఉద్యోగులతో ప్రభుత్వం వివిధ రకాల సర్వేలు చేయించింది. ఇందులో నిమద్యోగులకు సంబంధించిన సర్వే ప్రధానంగా ఉంది. ఇంటి దగ్గరే ఉండి వర్క్ ఫ్రం చేయాలనుకునే వారి డేటాను సదివాలయ ఉద్యోగులు సేకరించారు. వర్క్ ఫ్రం హోం కోసం ముందుకొచ్చిన నిరుద్యోగుల నుంచి సర్టిఫికెట్లు సైతం తీసుకుని అప్లోడ్ చేశారు. ఇప్పటి వరకూ అందుకు సంబంధించిన ఎటువంటి సమాచారమూ అభ్యర్థులకు లేకుండా పోయింది. సర్వే చేసి సర్టిఫికెట్లు అప్‌లోడ్ చేయడం వరకు మాత్రమే తమ పని అని సచివాలయ ఉద్యోగులు చెబుతున్నారు. వర్క్ ఫ్రం హోం సర్వే ఏమైందో ఏ ఒక్కరూ సమాధానం చెప్పడం లేదు. దీంతో వర్క్ ఫ్రం హోం కోసం ముందుకొచ్చిన చాలా మంది మహిళా నిరుద్యోగులు తీవ్ర నిరాశలో కూరుకుపోతున్నారు. కూటమి ప్రభుత్వ విధానాల పట్ల నిరుద్యోగ యువతలో తీవ్ర అసహనం వ్యక్తమవుతోంది.

నిరుద్యోగులను సమీకరించి ఉద్యమాలు

ఉద్యోగం కల్పించేంత వరకూ నిరుద్యోగ భృతి ఇస్తామని ఎన్నికల సమయంలో కూటమి నాయకులు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చి 17 నెలలు అయినా ఇప్పటి వరకూ నిరుద్యోగ భృతి ఆలోచన చేయడం లేదు. ప్రతి సంవత్సరం జాబ్ కేలండర్ విడుదల చేస్తామన్నారు. అదీ కూడా ఇవ్వడం లేదు. నిరుద్యోగులకు తక్షణమే ప్రభుత్వం భృతి ఇవ్వాలి. జాబ్ కేలండర్ విడుదల చేసి ఉద్యోగాలు భర్తీ చేయాలి. లేకుంటే నిరుద్యోగులను సమీకరించి ఉద్యమాలు చేపడతాం.

- ఎస్ అబ్దుల్లా, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

- ఓర్వకల్ తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పిఐసిలో భూములు కోల్పోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. ఓర్వకల్ పారిశ్రామికవాడలో స్థానిక యువతకు 75శాతం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం ఓర్వకల్లు తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. మండల కార్యదర్శి బి.నాగన్న అధ్యక్షతన జరిగిన ధర్నానుద్దేశించి గౌస్‌దేశాయ్ మాట్లాడారు. పారిశ్రామిక వాడ పేరుతో దాదాపుగా 30 వేల ఎకరాల భూమిని ప్రభుత్వం తీసుకుందన్నారు. ఇప్పటికే అనేకమంది రైతులకు నష్టపరిహారం అందలేదన్నారు. 2013 భూసేకరణ చట్ట ప్రకారం రైతులకు పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన పరిశ్రమల్లో బీహార్, చత్తీష్‌ఘడ్, బెంగాల్ తదితర రాష్ట్రాలకు చెందిన కార్మికులతో పనులు చేయించుకుంటున్నారన్నారు. జయరాజు స్టీల్ ప్లాంట్‌లో ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులే ఎక్కువ సంఖ్యలో పనిచేస్తున్నారన్నారు. మండలంలో అనేక గ్రామాల్లో ప్రజలకు మౌలిక సదుపాయాల అందడం లేదన్నారు. సిసి రోడ్లు, మురుగు కాలువలు నిర్మించాలని డిమాండ్ చేశారు. మండలంలో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ సతీష్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. గ్రామాల్లో రోడ్లు, మురుగునీటి కాలువలు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు కల్పించాలని, వికలాంగులు, వితంతువులు, వృద్ధాప్య పింఛన్లను పునరుద్ధరించాలని ఎంపిడిఒకు వినతి పత్రం ఇచ్చారు. సిపిఎం మండల నాయకులు ఎస్ మధుసూదన్, రామకృష్ణ, నాగరాజు, బొజ్జన్న, శ్రీరాములు, శివకుమార్, హరి, రవికుమార్, భూములు కోల్పోయిన రైతులు నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

మెగా రక్తదాన శిబిరం విజయవంతం

-ప్రారంభించిన జిల్లా సహకార అధికారి వెంకటకృష్ణ

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార సంఘం ఆధ్వర్యంలో 72వ అఖిలభారత సహకార వారోత్సవాల సందర్భంగా మెగాబ్లడ్ క్యాంప్ నిర్వహించారు. కల్లూరు సొసైటీ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో రైతులు, సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా జిల్లా సహకార అధికారి టి.వెంకటకృష్ణ, డిసిసి బ్యాంక్ సిఇఒ పి.రామాంజనేయులు మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. మిగతా ఉన్నతాధికారులు సహకార సంఘాల అధ్యక్షులు, సహకార సంఘాల ఉద్యోగులు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొని రక్తదానం చేశారు. ఆంధ్రప్రదేశ్ పిఎసిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కర్నూలు జిల్లా యూనిట్ హాజరైన వారందరికీ అభినందనలు తెలిపారు. హాజరైన వారందరికీ అభినందనలు తెలిపారు.

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న వెంకటకృష్ణ,తదితరులు

ఫలించిన పోరాటం...

- ఆరుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు విధుల్లోకి - సర్వీస్ రెన్యువల్ చేస్తూ ఆదేశాలిచ్చిన రిజిస్ట్రార్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాయలసీమ యూనివర్సిటీలో ఆరుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్ల సర్వీసు రెన్యువల్‌కు సంబంధించిన ఆమోదముద్ర వేస్తూ రాయలసీమ యూనివర్సిటీ ఉన్నత అధికారులు చర్యలు చేపట్టారు. గత కొన్ని రోజులుగా ఆరుగురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు సర్వీస్ రెన్యువల్ పై పోరాటం చేశారు. వారు చేసిన పోరాటానికి వర్సిటీ ఉన్నత అధికారులు దిగివచ్చి సర్వీసును రివ్యూ కమిటీ లేకుండానే చేసేశారు. ఇటీవల రాష్ట్ర ఉన్నత మండలి అన్ని యూనివర్సిటీలకు కాంట్రాక్టు , ఎంటిఎస్ కింద పనిచేస్తున్న టీచింగ్ ఫ్యాకల్టీ సర్వీస్‌లను రెన్యూవల్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అన్ని యూనివర్సిటీల మాదిరిగా రాయలసీమ యూనివర్సిటీలో మొదట సర్వీసులను రెన్యువల్ చేస్తూ ఉన్నత విద్యా మండలికి పంపించలేదు. రాయలసీమ యూనివర్సిటీలో 49 మంది కాంట్రాక్టు , ఎంటిఎస్(మినిమమ్‌టైమ్‌స్కేల్) పద్ధతిలో పనిచేస్తున్నటువంటి అసిస్టెంట్ ప్రొఫెసర్ల సర్వీసును రెన్యువల్ చేసేందుకు రివ్యూ కమిటీ పేరుతో వర్సిటీ ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. రివ్యూ పేరుతో వారికి గతంలో పని చేసిన సర్వీసును పరిగణనలోకి తీసుకోకుండా కొత్తగా సర్వీసులోకి తీసుకుంటున్నట్లుగా రాయించుకుని సర్వీసులనురెన్యువల్ చేశారు. ఇందులో కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్న ముగ్గురు , ఎంటిఎస్ పద్ధతిలో పనిచేసిన ముగ్గురు వర్సిటీ ఉన్నతాధికారుల చర్యలను ఖండించారు. వర్సిటీ ఉన్నతాధికారుల చర్యలను తప్పుపడుతూ రాష్ట్ర హైకోర్టును కూడా ఆశ్రయించారు. యుజిసి నిబంధనల ప్రకారం వీరి సర్వీసులను యధావిధిగా రెన్యువల్ చేయాలని హైకోర్టు కూడా గత నెలలో మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను అమలు చేస్తూ బుధవారం రాయలసీమ వర్సిటీ రిజిస్టర్ బి విజయకుమార్ నాయుడు వారు ఆరుగురికి సర్వీస్ రెన్యువల్ చేస్తూ విధుల్లోకి తీసుకుంటున్నట్లు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సాయినాథ్ మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం తమ సర్వీసులో రెన్యువల్ చేస్తూ విధుల్లోకి తీసుకోవడం పట్ల వర్సిటీ అధికారులకు వారు ధన్యవాదాలు తెలిపారు.

అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండ

• 2,72,757 రైతులకు రూ.181.51 కోట్ల లబ్ధి

• కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

అన్నదాతకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ పథకం కింద జిల్లాలో అర్హులైన 2,72,757 రైతులకు రూ.181.51 కోట్లు లబ్ధి చేకూరిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి పేర్కొన్నారు. బుధవారం కోడుమూరు నియోజకవర్గం ఆర్. కొంతలపాడులో అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ 2025- 26 రెండో విడత నిధుల విడుదల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం ఉల్లి పంటకు మంచి ధర పలికిందని, రైతులు ఈసారి ఎక్కువ మోతాదులో ఉల్లి సాగుచేశారన్నారు. ఈ సంవత్సరం అకాల వర్షాలు రావడం వల్ల ఉల్లి పంట దెబ్బ తిందన్నారు. రాష్ట్రంలో కర్నూలు జిల్లాలోనే ఎక్కువ పత్తి పంట పండుతుందన్నారు. స్లాట్ బుకింగ్‌కు సంబంధించిన సమస్యను కూడా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. వాటిని కూడా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు చెప్పారన్నారు. ఇక్కడ నీరు పుష్కలంగా ఉందని,వ్యవసాయం చేసే రైతులు అందరూ కూడా ప్రకృతి వ్యవసాయం చేయాలని కలెక్టర్ రైతులను కోరారు.1800 మంది పైగా రైతులు ప్రకతి వ్యవసాయం చేస్తున్నారని వారందరితో మాట్లాడామన్నారు. రూ.4 వేల పెట్టుబడి పెడితే రూ.60 వేలు లాభం వచ్చిందన్నారు. ఇంకొన్ని పంటల్లో రూ.10 వేల పెట్టుబడి పెడితే 70 వేలు లాభం వచ్చిందన్నారు. ఒకటే పంట మీద ఆధారపడకుండా 2, 3 రకాల పంటలు సాగు చేయాలని కలెక్టర్ రైతులను కోరారు.. ఆయిల్ ఫామ్ సాగుకి సంబంధించి మొక్కలు అన్ని ఫ్రీగా ఇస్తారన్నారు.. హెక్టార్ కు రూ.5 వేల పండించడానికి అలాగే దాంట్లో అంతర్ పంటలు పండించడానికి కూడా ఇంకొక రూ.5 వేల ఇస్తున్నారన్నారు.. సంబంధిత పంటకు నీరు ఎక్కువగా ఉండాలని ఇక్కడ నీటి లభ్యత ఎక్కువగా ఉందని రైతులందరూ ఆయిల్ ఫామ్ పెంచాలని కోరారు. కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ - పిఎం కిసాన్ 2025- 26 రెండవ విడత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కడప జిల్లా నుండి లాంఛనంగా ప్రారంభించారన్నారు. ఈ పథకంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూ.2 వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు ఇచ్చిందన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణారెడ్డి, ఎల్‌డిఎం రామచంద్ర రావు, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సాలు రెడ్డి, కర్నూలు రూరల్ తహశీల్దార్ రమేష్, గ్రామ సర్పంచి మహానంది, బి.తాండ్రపాడు సర్పంచి జయన్న పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ సిరి. వేదికపై ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, అధికారులు

సెంట్రల్ డ్రగ్స్ ఆఫీసులో చోరీకి యత్నం

దొంగను పట్టుకోబోయి గాయపడిన వాచ్‌మేన్

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఎపిఎంఎస్ఐడిసి ఆఫీస్ కింది భాగంలో ఉన్న సెంటర్ డ్రగ్ స్టోర్ వెనుక భాగంలో బుధవారం తెల్లవారుజామున చోరీకి యత్నించారు. ఎపిఎంఎస్ఐడిసి , సెంట్రల్ డ్రగ్స్ స్టోర్‌లో అమర్చిన ఎసిలకు కాపర్ వైర్స్‌ను కోసివేసి వాటిని తరలించడానికి ప్రయత్నించిన దొంగను వాచ్‌మేన్ పోలయ్య గమనించి పట్టుకునే ప్రయత్నం చేశారు. దొంగ వాచ్‌మెన్‌ను తోసేసి పెద్దరాయితో దాడి చేయడానికి ప్రయత్నించి వాచ్మెన్ నుండి తప్పించుకొని పారిపోయాడు. తరువాత ఎపిఎంఎస్ఐడిసి అధికారులు వాచ్‌మెన్ పోలయ్య 3 టౌన్ పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసును పోలీసులు విచారిస్తున్నారు. గతంలో కూడా రెండుసార్లు ఎపిఎస్ఐడిసి ఆఫీస్‌లో దొంగతనం చేశారు.అప్పుడు ఫిర్యాదు చేసినా దొంగతనాలు ఆగటం లేదు. పక్కనే వున్న కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యాశాలలో కూడా ఇలాంటి దొంగతనాలు చోటు చేసుకుంటున్నాయి.

రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

-ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

అన్నదాత సుఖీభవ కింద రైతులకు సాయం పంపిణీ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. బుధవారం ఓర్వకల్లు మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పాణ్యం నియోజకవర్గ పరిధిలో అన్నదాత సుఖీభవ రైతులకు సాయం అందజేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి రైతులకు మెగా చెక్కును అందజేశారు. ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేస్తుందన్నారు. గత పాలకుల కంటే కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. రైతులు అన్ని విధాలుగా లబ్ధి చేకూర్చేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.టిటిపి మెంబర్ మల్లెల రాజశేఖర్, విశ్వబ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ పార్వతమ్మ , టిడిపి కల్లూరు అర్బన్ ఇన్‌ఛార్జి పెరుగు పురుషోత్తంరెడ్డి, మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్లు సిఎస్.సుధాకర్ రెడ్డి, నాగేశ్వర్‌రెడ్డి, టిడిపి మండల నాయకులు గుట్టపాడు మోహన్ రెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, విజయుడు, కాజా మియా , మాజీ మండల అధ్యక్షుడు గోవింద్ రెడ్డి తహశీల్దార్ విద్యాసాగర్ , వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజశేఖర్, విఒ వేదమణి, పాల్గొన్నారు.

రైతులకు మెగాచెక్కును అందజేస్తున్న పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి, పార్వతమ్మ

రోడ్డు ప్రమాదాలు నివారించాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

-మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి, వేదికపై ఎస్పి

రోడ్డు ప్రమాదాలను పూర్తిగా తగ్గించేందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ..సిరి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్లాక్ స్పాట్స్‌గా గుర్తించిన రహదారి ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగకుండా బ్యారికేడింగ్, రంబుల్ స్ట్రిప్స్, సైన్‌బోర్డులను నెల లోపు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ ప్రతిపాదించిన విధంగా ఆర్అండ్‌బి, నేషనల్ హై వేస్‌కు సంబంధించిన రోడ్లలో అప్రోచ్‌రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎండిపోయిన చెట్లను తొలగించాలని ఎస్ఇలను ఆదేశించారు. ఎల్లమ్మ దేవాలయం దగ్గర జరుగుతున్న అప్రోచ్ రోడ్డు పనులను డిసెంబర్ 10లోపు పూర్తి చేసి హ్యాండోవర్ చేయాలని ఆదేశించారు. మోటర్ వెహికల్ యాక్సిడెంట్ ఫండ్ ద్వారా యాక్సిడెంట్ జరిగిన బాధితులకు ఏడు రోజులలోపు రూ. 1.5 లక్షల వరకు క్యాష్‌లెస్ మెడికల్ ట్రీట్‌మెంట్ ఇచ్చే పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రహ్- వీర్ పథకం కింద మోటర్ వెహికల్ ప్రమాదానికి గురైన బాధితులను గోల్డెన్ అవర్‌లో ఏమేమి వచ్చేది మెడికల్ కేర్ అందించి కాపాడిన వారికి గుడ్ సమరిటన్ గా అభినందిస్తూ రూ. 25 వేల వరకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పిస్తాహౌస్ నుండి ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వరకు ఇల్యూమినేషన్ పనులు వెంటనే చేయాలని హైవే, ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. చిన్నటేకూరు వద్ద బస్సు ప్రమాదం జరిగిన చోట పగులగొట్టిన డివైడర్‌ను వెంటనే నిర్మించాలని నేషనల్ హై వేస్ అధికారులను ఆదేశించారు. ఆర్ అండ్ బి ఎస్ఇ మహేశ్వర రెడ్డి, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిటిసి శాంత కుమారి, నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్లు, పంచాయతీ రాజ్ ఎస్ఇ వేణుగోపాల్, ఆర్‌టిసి ఆర్ ఎం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టాలి

జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాల ,వినియోగాన్ని పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి, ఎస్పి విక్రాంత్ పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం నార్కోటిక్స్‌కోఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీల్లో మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమాలను పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు. ఎస్పి విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ... కొన్నిచోట్ల పంటపొలాల్లో సాధువులు విత్తనాలు ఇచ్చి గంజాయి సాగు చేస్తున్నారన్నారు. మత్తు పదార్థాల వినియోగాన్ని గుర్తించేందుకు హైదరాబాదు నుంచి డ్రగ్ అడిక్షన్ కిట్స్ తెప్పించాలని డిఎంహెచ్ఒను ఆదేశించారు. సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ శాంతకుమారి, ఈగల్ ఎస్ఐ సుజన్ కుమార్, డిఎంహెచ్ డాక్టర్ భాస్కర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాధిక, బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధిలో కూటమి ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-గూడూరు

గూడూరు సభలో మాట్లాడుతున్న కెవి.నారాయణ

కర్నూలు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు నిర్మించడంలో, జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి. నారాయణ విమర్శించారు. గూడూరు పట్టణంతో పాటు మండలంలోని గ్రామాలలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం, మండల అభివృద్ధికి గూడూరు సిపిఎం ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో జీపుజాతా నిర్వహించారు. జీపు జాత మండలంలోని అన్ని గ్రామాలలో తిరిగి బుధవారం సాయంత్రం గూడూరుకు చేరుకుంది. గూడూరులో సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి జె. మోహన్ అధ్యక్షతన గూడూరు బస్టాండ్‌లోనిర్వహించిన బహిరంగ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి. నారాయణ మాట్లాడారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులో నిర్మాణం, చేయడంలో జిల్లా సమగ్ర అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నాయన్నారు. 16 నెలలు దాటినా కూటమి ప్రభుత్వంలోని పాలకులు ఎవరు మాట్లాడడం లేదన్నారు. కూటమి ప్రభుత్వంలోని ఎమ్మెల్యేలు ఎంపీలు అంతా సొంత ఆదాయాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు తప్ప జిల్లాలోని ప్రజలు ఇబ్బందులు, పడుతున్న సమస్యల గురించి ఆలోచన చేయడం లేదన్నారు. జిల్లాకు రూ.పదివేల కోట్లు కేటాయిస్తే ఇటు గుండ్రేవుల అటు వేదవతి రిజర్వాయర్లు నిర్మాణంతో పాటు జిల్లా సమగ్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. గూడూరు మండలంలో ప్రజా సమస్యలు పేరుకుపోయాయని అన్నారు. గూడూరు పట్టణాన్ని మున్సిపాలిటీ చేసి ప్రజలకు పన్నుల బారాల వేశారే తప్ప అభివృద్ధి మాత్రం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. తాగునీటి సమస్య ఉన్నా గత ప్రభుత్వ పాలకులు ప్రస్తుత పాలకులు కూడా పట్టించుకోవడంలేదన్నారు. పాలకులు పరిష్కరించకపోతే ప్రజలను ఏకం చేసి పెద్ద ఎత్తున సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమిస్తుందని హెచ్చరించారు. సిపిఎం ప్రాంతీయ కమిటీ సభ్యుడు వెంకటేశ్వర్లు, గూడూరు సిపిఎం నాయకులు దానమన్న, మద్దిలేటి, మధు,సి బెలగల్ సిపిఎం నాయకులు ఖాజా హుస్సేన్, అక్బర్, హమాలి కార్మికులు మునెప్ప, సుంకన్న, నాగేష్, గోపి, శేఖర్, మాబు, హమాలి కార్మికులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీకి నివాళి అర్పిస్తున్న సిఇఒనాసరరెడ్డి, మన్సూర్ రహ్మాన్ , కల్యూర,

ఇందిరా గాంధీకి ఘన నివాళి

-విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం ఇందిరాగాంధీజయంతిని నిర్వహించారు. ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ సిఇఒ పి.నాసర రెడ్డి , చంద్ర శేఖర కల్యూర ,రిటైర్డ్ ప్రొఫెషర్ మన్సూర్ రహిమాన్ పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయసంస్థ ఇన్ చార్జి సెక్రెటరీ వి.పెద్దక్క సభకు అధ్యక్షత వహించినారు. నాసరరెడ్డి , చంద్ర శేఖర కల్యూర, మన్సూర్ రహ్మాన్ , వి పెద్దక్క ఇందిరా గాంధి జయంతిని పురష్కరించుకుని మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్ర పటానికి పూలమాల వేస్తు ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్ పెంపొందించడానికి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నారు. వాటి వలన విద్యార్థులలో పఠనాసక్తి పెరిగి వారి చదువులలో టాలెంట్ అబివృద్ధి అయి మంచి ఉద్యోగాలు పొందాలన్నారు. అతిథులను జిల్లాపరిషత్ సిఇఒ నాసరరెడ్డి దుశ్శాలువా, మెమెంటోతో సన్మానించారు.వివిధ పాఠశాలల నుండి వచ్చిన దాదాపు 150 మంది విద్యార్థులకు క్విజ్ పోటీలను ప్రొపెషరు మన్సూర్ రహిమాన్ , వి. పెద్దక్క , కల్యూర పోటీలను నిర్వహించారు. సహాయ గ్రంథాలయాధికారి వజ్రాల గోవిందరెడ్డి, లైబ్రేరియన్ యస్ బాష, సీనియర్ అసిస్టెంట్ మగ్బుల్ బాష, నసీమాభీ,పద్మావతమ్మ, ఈశ్వరమ్మ, నాగభాస్కర్, ఉమ తదితర గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు టీచర్లు,విద్యార్థులు పాల్గొన్నారు.

సిఒపిడిపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఆయుష్మాన్ కాలేజీలో అవగాహన

వరల్డ్ సిఒపిడి డే సందర్భంగా మైప్ ఫార్మా డి విద్యార్థులు కర్నూలు సోమిశెట్టి నగర్‌లోని ఆయుష్మాన్ నర్సింగ్ కాలేజీలో అవగాహన సదస్సు నిర్వహించారు. షార్ట్‌బ్రీత్ థింక్ సిఒపి అనే థీమ్‌తో సిఒపిడి లక్షణాలు, కారణాలు, నివారణ చర్యలు, ముందస్తు నిర్ధారణ ప్రాధాన్యత వంటి అంశాలను విద్యార్థులకు వివరించారు. ధూమపానం, వాయు కాలుష్యం, వృత్తి సంబంధిత దుమ్ము, జీవనశైలి అలవాట్లు వంటి అంశాలు సిఒపిడి పెరుగుదలకు కారణమవుతాయని విద్యార్థులు వివరించారు. శ్వాస వ్యాయామాల ప్రదర్శన కూడా చేశారు. రెండు సంస్థల అధ్యాపకులు అభినందించారు. శ్వాసకోశ ఆరోగ్యంపై సమాజంలో అవగాహన పెంపు అత్యంత అవసరమని పేర్కొన్నారు.

బాలికలతో మాట్లాడుతున్న మహిళా అధికారులు

చదువుతోనే బంగారు భవిష్యత్తు

- జెసిఐ స్నేహలత, ఎంఇఒ సావిత్రమ్మ

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రస్తుత సమాజంలో బాలికలందరూ చదువుల్లో రాణిస్తేనే మంచి భవిష్యత్తు ఉంటుందని జెసిఐ స్నేహలత, ఎంఇఒ సావిత్రమ్మ తెలిపారు. బుధవారం చిప్పగిరిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ప్రిన్సిపల్ సౌజన్య ఆధ్వర్యంలో ప్రాజెక్టు డిగ్నిటీ కార్యక్రమం నిర్వహించారు. ఐర్సింగ్ కర్స్ యాక్సిస్ ఎనర్జీ సంస్థలకు చెందిన మహిళా అధికారులు కెజిబివి బాలికలకు అవగాహన కల్పించారు. ప్రాజెక్టు డిగ్నిటీ కార్యక్రమం ద్వారా 10 నెలలకు సరిపడే శానిటరీ ప్యాడ్స్ బాలికలకు అందించడంతోపాటు పాఠశాలల్లో ఇన్సినిరేటర్లను ఏర్పాటు చేయించారు. యాక్సిస్ ఎనర్జీ సంస్థకు చెందిన మహిళా అధికారి వీణ, ఐర్సింగ్ కర్స్ సంస్థ మహిళా అధికారి స్వప్న మాట్లాడుతూ... చిప్పగిరి కెజిబివి బాలికలు చదువుల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. మంచి చదువు, ఆరోగ్యపరంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న కెజిబివి పాఠశాల ప్రిన్సిపల్ సౌజన్య, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. మహిళా అధికారులు అరవింద, అమరిన్ బేగం, స్వప్న, ప్రణీత, తులసి పాల్గొన్నారు.

ఆస్పరిలో శుద్ధజల కేంద్రం ప్రారంభం

శుద్ధ జల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరిలో పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ మూలింటి రాధమ్మ ఏర్పాటు చేసిన శుద్ధజల కేంద్రాన్ని ఎంపిడిఒ గీతావాణి, తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, సిఐ గంగాధర్ బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ... ప్రజలకు రూ.2లకే బిందె నీళ్లు అందిస్తున్నట్లు తెలిపారు. రూ.100లకు ఒక స్మార్ట్ కార్డు తీసుకుని, రూ.2లకు బిందె చొప్పన నీరు పట్టుకోవచ్చన్నారు. ప్రయివేట్ వాటర్ ప్లాంట్ దగ్గర ఒక బిందె నీరు రూ.5 నుంచి రూ.7లకు తీసుకుంటున్నారని తెలిపారు. ముందుగా సర్పంచ్ రాధమ్మ అధికారులకు వార్డు సభ్యులు శాలువా, పూలమాల వేసి సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి విజయ రాజు, వైస్ సర్పంచ్ వెంకటేశ్వరమ్మ, వార్డు సభ్యులు అలీ బాషా, మహేష్, రామేశ్వర, శ్రీదేవి, వెంకట రాముడు, హంపయ్య, లక్ష్మీ దేవి, కృష్ణమూర్తి, గ్రామ పెద్దలు ఎస్.తిమ్మన్న, రాఘవేంద్ర, కేశవ రెడ్డి, తిప్పయ్య, గఫూర్, నరసప్ప, నాగన్న పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు మదిరె విద్యార్థులు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల ఉపాధ్యాయులు

మండలంలో మదిరె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగన్న తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ... చిత్తూరు జిల్లా పలమనేరులో జరిగే అండర్-14 బేస్‌బాల్ పోటీలకు సోమలింగ, అలేఖ్య, అండర్-17 విభాగంలో నంద్యాల జిల్లా అహోబిలంలో జరిగే పోటీలకు ఉషా వాణి ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు జి.ఈరన్న, ఎం.చాముండి అభినందించారు. ఉపాధ్యాయులు రంగనాయకులు, అరుణ జ్యోతి, శ్రీనివాసులు, సుధాకర్ బాబు, గాదిలింగప్ప, ఆంజనేయులు, శేఖర్, యువరాజు, రాము, రామ్మూర్తి, మహానంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థులు ఎంపిక

మండలంలోని పెద్దతుంబలం నేషనల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి తెలిపారు. అండర్-14 బాలికల విభాగంలో శ్రీలత, అండర్-17 బాలికల విభాగంలో బి.స్వప్న, అండర్-17 బాలుర విభాగంలో బి.హరికృష్ణ ఎంపికయ్యారని చెప్పారు. వ్యాయామ ఉపాధ్యాయులు బసవరాజు, బాలును అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పంట కాలువలు పూర్తయ్యే వరకు పోరాటం

- సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్

ప్రజాశక్తి- దేవనకొండ

మండలంలో హంద్రీనీవా ప్రాజెక్టు కింద పెండింగ్ పంట కాలువల నిర్మాణాలు పూర్తయ్యే వరకు, ప్రతి ఎకరాకు సాగునీరందించే వరకు రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పోరాడాలని సిపిఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్, జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎమ్‌డి.ఆనంద్‌బాబు కోరారు. సాగునీటి సమస్యల పరిష్కారానికి సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన బైక్ యాత్ర బుధవారం పి.కోటకొండ గ్రామం నుంచి బేతపల్లి, చెల్లెల చెలిమల, బంటుపల్లి, గుడిమిరాళ్ల, గుండ్లకొండ, నేలతలమర్రి గ్రామాల మీదుగా దేవనకొండకు చేరింది. దేవనకొండ ప్రధాన రహదారుల గుండా భారీ ర్యాలీగా వచ్చి తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. సిపిఎం మండల కమిటీ సభ్యులు సూరి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో అనధికారికంగా రైతులు

దేవనకొండ బైక్ యాత్రలో సిపిఎం నాయకులు

హంద్రీనీవా ప్రధాన కాలువల ద్వారా డీజిల్ మోటార్లు పెట్టుకుని పంటలు సాగు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. నిర్దిష్టంగా పంట కాలువలకు సాగునీరు అందించలేని దుస్థితి నెలకొందని విమర్శించారు. మండలంలో తెర్నేకల్ - కరివేముల - కప్పట్రాళ్ల గ్రామాల మధ్యలో పెండింగ్‌లో ఉన్న ప్రధాన కాలువల పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గుండ్లకొండ గ్రామం వద్ద హంద్రీనీవాకు స్లూయిజ్ ఏర్పాటు చేయడం ద్వారా గుండ్లకొండ, గుడిమిరాళ్ల, బేతపల్లి, బంటుపల్లి, చెల్లెల చలిమల, కోటకొండ, మాచాపురం గ్రామాలకు సాగునీరు అందించవచ్చని తెలిపారు. రూ.120 కోట్లు కేటాయించి హంద్రీనీవా పంట కాలువల నిర్మాణాలు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

రైతుల ఆర్థిక అభివృద్ధే ధ్యేయం

- కోఆపరేటివ్ అధికారి శిరీష

ప్రజాశక్తి - కౌతాళం

రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా చేయడమే సహకార సంఘాల ధ్యేయమని డివిజన్ కోఆపరేటివ్ అధికారి శిరీష, సబ్ డివిజన్ కోఆర్డినేటర్ రామారావు, సహకార సంఘం అధ్యక్షులు వెంకట పతి రాజు పేర్కొన్నారు. బుధవారం స్థానిక సహకార సంఘం కార్యాలయంలో 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమ సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. టిడిపి పట్టణ అధ్యక్షులు రాజానందు, సిఇఒ వెంకటేష్ పాల్గొన్నారు.

జిన్నింగ్ పరిశ్రమలను ప్రోత్సహిస్తే..

రైతులకు లాభసాటి ధర

- ఆదోని కాటన్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు కుబేర్‌నాథ్

ప్రజాశక్తి - ఆదోని

సమావేశంలో మాట్లాడుతున్న కుబేర్‌నాథ్

కార్పొరేట్ సంస్థలకు ఇచ్చే రాయితీలను పత్తి జిన్నింగ్ పరిశ్రమ యజమానులకు ఇచ్చి ప్రోత్సహిస్తే.. పత్తి రైతులకు లాభసాటి ధర కల్పిస్తామని ఆదోని కాటన్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు, ఎండిబిఎల్ పత్తి పరిశ్రమ యజమాని బత్తిని కుబేర్‌నాథ్ తెలిపారు. బుధవారం ఆదోనిలో జరుగుతున్న పత్తి రైతుల సమ్మేళనానికి ప్రత్యేక ఆహ్వానితునిగా హాజరయి మాట్లాడారు. దేశంలో ఏ వ్యవసాయ మార్కెట్ యార్డులోనూ కల్పించని ధర ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పత్తికి కల్పిస్తున్నామని తెలిపారు. రైతు సంఘాల డిమాండ్ న్యాయమైనదేనని, రైతులకు ఎంత ధర చెల్లించినా తక్కువేనని అన్నారు. గతంలో ఆదోని మార్కెట్ యార్డులో రికార్డు స్థాయిలో రూ.13,600 ధర కల్పించామని గుర్తు చేశారు. సిసిఐ ద్వారా 7 క్వింటాళ్ల కొనుగోలు నిబంధనను మరింత పెంచాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ప్రభుత్వం వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, స్పిన్నింగ్, జిన్నింగ్, ఆయిల్ పరిశ్రమలకు రాయితీలు కల్పించాలని కోరారు.

పోరాటాలతోపాటు సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

విద్యా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తూనే సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటామని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు బండి లోకేష్ కుమార్, రవి, అలీ బాషా తెలిపారు. బుధవారం మండలంలోని పెద్దహరివాణం బాలుర బీసీ హాస్టల్‌ను సందర్శించి హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. స్టడీ హాల్లో నల్ల బోర్డు లేదని విద్యార్థులు తమ దృష్టికి తెచ్చారన్నారు. స్పందించి నల్ల బోర్డు అందజేశామని తెలిపారు. నల్ల బోర్డు అందుబాటులో ఉంచాలని వార్డెన్ దృష్టికి తీసుకెళ్లిన స్పందించలేదని విద్యార్థులు తెలిపారన్నారు. వారి అవసరాన్ని గమనించి బోర్డు ఏర్పాటు చేయించడంతో విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

నల్ల బోర్డును అందజేస్తున్న నాయకులు

పర్యాటక కేంద్రంగా గాజులదిన్నె ప్రాజెక్టు

- పర్యాటక శాఖ ఎఇ రాజేష్

ప్రజాశక్తి - గోనెగండ్ల

మండలంలోని గాజులదిన్నె ప్రాజెక్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తగిన చర్యలు చేపడుతున్నట్లు ఎపి పర్యాటక శాఖ ఎఇ రాజేష్ తెలిపారు. బుధవారం గాజులదిన్నె ప్రాజెక్టు భూముల్లో ఎకరా భూమిని స్థానిక రెవెన్యూ అధికారులతో సర్వే చేసినట్లు ఆయన తెలిపారు. ఈ స్థలంలో చిన్న పిల్లల కోసం ఆహ్లాదకరంగా ఒక పార్కు ఏర్పాటు చేయడంతో పాటు రెస్టారెంట్, మరుగుదొడ్ల సముదాయాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. సర్వేయర్లు సుధారాణి, సాజిత్ పాల్గొన్నారు.

సర్వే చేస్తున్న అధికారులు

టిడిపితోనే రైతు సంక్షేమం : ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

టిడిపితోనే రైతు సంక్షేమం సాధ్యమని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని దైవందిన్నె గ్రామంలో 'అన్నదాత సుఖీభవ' రెండో విడత నిధుల చెక్కును ఆవిష్కరించారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రసంగాలను రైతులు, స్థానికులతో కలిసి వర్చువల్‌గా వీక్షించారు. అనంతరం నియోజకవర్గంలోని 38,318 మంది రైతులకు సంబంధించిన రూ.25.78 కోట్ల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. అంతకుముందు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానికులు, పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. గ్రామంలోని వాల్మీకి విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. టిడిపి నాయకులు కెటి.వెంకటేష్ పాల్గొన్నారు. **కౌతాళం** సహకార సంఘం కార్యాలయ ఆవరణలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో 'అన్నదాత సుఖీభవ', 'పిఎం కిసాన్' సభ నిర్వహించారు. టిడిపి మంత్రాలయం ఇన్‌ఛార్జీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి, జనసేన ఇన్‌ఛార్జీ లక్ష్మన్న, టిడిపి కౌతాళం మండల అధ్యక్షులు సురేష్ నాయుడు మాట్లాడుతూ... నియోజకవర్గంలో 41,992 మంది రైతుల ఖాతాలో రూ.27.616 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. కౌలు రైతులకు కూడా కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఎఒ శేషాద్రి పేర్కొన్నారు. కౌతాళం సర్పంచి పాల్ దినకరన్ మాట్లాడుతూ... అధిక వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంట నష్టపరిహారం అందేలా కృషి చేయాలని కోరారు. తుంగభద్ర ప్రాజెక్టు ఛైర్మన్ టిప్పు సుల్తాన్, సహకార సంఘం అధ్యక్షులు వెంకటపతి రాజు, మారెప్ప, సీనియర్ నాయకులు అడివప్ప గౌడ్, సతీష్ నాయుడు, రాజానందు, ప్రత్యేకాధికారి రాజు, తహశీల్దార్ రజనీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. **ఆలూరు** వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎడిఎ చెంగల రాయుడు ఆధ్వర్యంలో పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ కార్యక్రమం నిర్వహించారు. టిడిపి ఆలూరు ఇన్‌ఛార్జీ వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ... నియోజకవర్గంలో 63,317 మంది రైతుల ఖాతాలకు రూ.42.08 కోట్లు జమ చేస్తున్నారని తెలిపారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ బిల్లేకల్ వెంకటేశ్వర్లు, శీనప్ప, కిట్టు, రైతులు పాల్గొన్నారు.



ఎమ్మిగనూరులో చెక్కును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే బీవీ



కౌతాళంలో చెక్కును ఆవిష్కరిస్తున్న రాఘవేంద్రరెడ్డి

ఆలూరులో మాట్లాడుతున్న జ్యోతి

టిడిపితోనే గ్రామాలాభివృద్ధి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించాలి - ఎమ్మెల్యే బీవీ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు/గోనెగండ్ల

టిడిపితోనే గ్రామాలాభివృద్ధి సాధ్యమని, రానున్న రోజుల్లో స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర రెడ్డి తెలిపారు. బుధవారం గోనెగండ్ల మండలం గంజహళ్లి వైసిపి ఎంపిటిసి నాగరాజు, మాజీ ఎంపిటిసి బందే నవాజ్ అనుచరులు 60 కుటుంబాలు గ్రామ నాయకులు ప్రహ్లాద, ఉరుకుందు, అరవ నరసింహుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ సమక్షంలో టిడిపిలో చేరారు. ఎమ్మెల్యే బీవీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను చూసి, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న తీరును చూసి పార్టీలోకి చేరికలు కొనసాగుతున్నాయని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వంలో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి పని చేసిన దాఖలాలు లేవని, కేవలం ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టిందని విమర్శించారు. గంజహళ్లి బడేసాబ్ తాత దర్గాకు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు వస్తుంటారని, అక్కడ సాగు, తాగునీటి వసతిని కల్పిస్తానని హామీ ఇచ్చారు. అక్కడున్న చెరువుకు నీళ్లు తెప్పిస్తానని తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ మల్లయ్య, టిడిపి నాయకులు వెంకట కృష్ణమ నాయుడు, తిరుపతయ్య నాయుడు, సింగిల్ విండో ఛైర్మన్లు తిమ్మారెడ్డి, రామాంజనేయులు, ఎన్‌వి.మురళీ నాయుడు, బేతాళ బడేసాబ్, నజీర్ అహ్మద్, రామాంజనేయులు, చంద్రశేఖర్, రహంతుల్లా, నజీర్ సాహెబ్, షేక్షావలీ, గౌవుండా రహమతుల్లా, గంజహళ్లి మాజీ సర్పంచి శ్రీను, తలారి శీను, ఖాజావలీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి

ప్రజాశక్తి - హొళగుంద

హొళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి చలువాది భూమిక రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఖబీర్ సాబ్ తెలిపారు. కర్నూలులో నిర్వహించిన అండర్-17 కబడ్డీ ఎంపిక పోటీల్లో బాలికల విభాగంలో భూమిక ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవడం పట్ల గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థిని అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న సిబ్బంది

జిల్లా సాధనకు ఉద్యమం తీవ్రతరం

- టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణమ్మ

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని జిల్లా సాధనకు అన్ని ప్రాంతాల ప్రజలు మద్దతు ప్రకటించాలని, ఉద్యమం తీవ్రతరం చేస్తున్నట్లు టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ తెలిపారు. ఆదోని జిల్లా చేయాలని, పెద్దహరివాణం గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరుతూ చేపట్టిన దీక్ష బుధవారం నాలుగో రోజుకు చేరింది. దీక్ష శిబిరానికి కృష్ణమ్మ, తెలుగు రైతు జిల్లా అధికార ప్రతినిధి సాయిబాబు సంపూర్ణ మద్దతు ప్రకటించి మాట్లాడారు. ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే ఆదోనిని జిల్లా చేసుకోవడమే అంతిమ లక్ష్యమన్నారు. ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆలూరు, పత్తికొండ ప్రాంతాల ప్రజలు కూడా ఆదోని జిల్లా కోసం గళం విప్పాలని కోరారు. కర్నూలు పశ్చిమ ప్రాంతంలో వైద్యం, ఆరోగ్యం, తాగు, సాగునీరు, విద్య, రవాణా, ప్రభుత్వ సేవలు వంటి అనేక విభాగాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని తెలిపారు. సమస్యలు శాశ్వతంగా పరిష్కారం కావాలంటే ప్రత్యేక జిల్లా తప్పనిసరి అని చెప్పారు. మాజీ ఎంపిపి మురళీ, మాజీ సర్పంచి మాధవ్, మాజీ కౌన్సిలర్ మారుతి, యూనిట్ ఇన్‌ఛార్జీ కల్లుబాయి మల్లికార్జున, బజారప్ప, రాగప్ప, దేవేంద్ర, లక్ష్మీనారాయణ, బాబురావు, అబ్దుల్, మునిస్వామి, గనేకల్ సుంకన్న, చిరంజీవి, రామాంజనేయులు పాల్గొన్నారు.

పలు పార్టీల సంఘీభావం

పట్టణంలోని భీమాస్ కూడలిలో నిర్వహిస్తున్న దీక్ష శిబిరానికి ప్రజాసంఘాలు, రాజకీయ నాయకులు సంఘీభావం తెలిపారు. వైసిపి మహిళా జిల్లా అధ్యక్షులు శశికళ కృష్ణమోహన్ సందర్శించి సంఘీభావం తెలిపారు. పెద్దహరివాణం సాధన కమిటీ చేపట్టిన రిలే నిరాహార దీక్షకు జనసేన ఇన్‌ఛార్జీ మల్లికార్జున ఆదేశాల మేరకు జనసేన నాయకులు సంఘీభావం తెలిపారు. జనసేన నాయకులు గాజుల రాజశేఖర్, శ్రీనివాసులు, చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు మలిశెట్టి రేణు వర్మ, మండల అధ్యక్షులు ఎం.తాహేర్ వలీ, మండల నాయకులు పులి రాజు, జనసేన నాయకులు విక్రమ్, ప్రకాష్, ఎవి.వెంకటేష్, రాజు, శ్యామ్, రాకేష్, వలి, బాష, సిద్ధయ్య, హేమ చంద్రారెడ్డి, ఉరుకుందు, రాకేష్, శ్రీనివాసులు శిబిరాన్ని సందర్శించి మద్దతు ప్రకటించారు. సాధన కమిటీ నాయకులు ఆదినారాయణ రెడ్డి, సర్పంచి రాము, నాగరాజు, కర్రెప్ప స్వాగతం పలికారు.



దీక్ష శిబిరానికి సంఘీభావం తెలుపుతున్న కృష్ణమ్మ

మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య

ఎన్‌కౌంటర్ పేరుతో మావోయిస్టుల హత్య

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య

ప్రజాశక్తి - ఆదోని

లొంగిపోతామని కబురు పంపినా ఎన్‌కౌంటర్ పేరుతో మావోయిస్టులను ప్రభుత్వమే హత్య చేయించిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య విమర్శించారు. బుధవారం పత్తి రైతుల రాష్ట్ర సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆరుగురు మావోయిస్టులను ఎన్‌కౌంటర్ పేరుతో హత్య చేశారని తెలిపారు. లొంగిపోయేందుకు వచ్చి మావోయిస్టులను పక్కా ప్రణాళికతోనే కాల్చి చంపారని మండిపడ్డారు. హిడ్మాతోపాటు మరి కొంతమంది ఒరిస్సా, ఛత్తీస్‌గడ్, ఎపి ప్రాంతాలకు చెందిన మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోయేందుకు వచ్చారన్నారు. విజయవాడ, గుంటూరు, ఏలూరు, కాకినాడ, కృష్ణా ప్రాంతాల్లో ఉన్నారని తెలుసుకున్న ప్రభుత్వం వారిని టార్గెట్ చేసి అడవిలో కాల్చి చంపించిందని తెలిపారు. 50 మందిని అరెస్టు చేశారన్నారు. ఎన్‌కౌంటర్‌పై న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు రామచంద్రయ్య, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కెవిపి.ప్రసాద్, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, రైతు సంఘం నాయకులు జగన్నాథం, సుదర్శన్, వీరేష్, కల్లుబావి రాజు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణను ఆపాలి

- కోటి సంతకాల సేకరణలో మల్లికార్జున రెడ్డి

సంతకాల సేకరణ చేపడుతున్న నాయకులు

ప్రజాశక్తి - కౌతాళం

ప్రభుత్వం చేపట్టిన మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణను ఆపాలని వైసిపి మండల నాయకులు బూదూరు మల్లికార్జున రెడ్డి విమర్శించారు. బుధవారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు మంత్రాలయం మండలం బూదూరు గ్రామంలో కోటి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణ వల్ల పేద విద్యార్థులు మెడిసిన్ చదువుకు దూరమయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు వైద్య ఖర్చులు మరింత పెరిగే అవకాశం ఉందని వాపోయారు. కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలల ప్రయివేటీకరణపై పునరాలోచించాలని సూచించారు. వైసిపి నాయకులు సుధాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, లక్ష్మారెడ్డి, రామలింగారెడ్డి, నర్సిరెడ్డి, వెంకటేష్, దస్తగిరి, మల్లప్ప, పాల్గొన్నారు.

శానిటేషన్, నీటి సరఫరా పరిశీలన

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పట్టణంలో శానిటేషన్, నీటి సరఫరాను మున్సిపల్ కమిషనర్ ఎన్.గంగిరెడ్డి పరిశీలించారు. బుధవారం పట్టణంలోని ఎంఎస్ నగర్ ప్రాంతంలో పర్యటించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE IInd ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: KURNOOL
O.S.No: 1064/2024

1. Pedda Devanna, S/o late Dasanna, Aged 52 Years, Hindu, Agriculture,
2. Chinna Devanna, S/o late Dasanna aged 49 Years, Hindu, Agriculture,
Both are residents of Ulchala Village, Kurnool Mandal, Kurnool District. ...Plaintiff

Vs

1. K. Pyapili Ramana,
2. K.Srinivasulu
3. Kondapogula Lakshmi Devi, S/o eddulamala, Hindu, aged 35 years, agriculture, All are residents of Masa Masjid, Sunkesla Road, Kurnool. ...Defendants

SUMMONS TO 3rd DEFENDANT

పై నెంబరు దావా O.S.No.1064/2024 ను ప్రతివాదులు అయినా మీపై దావాను షెడ్యూలు ఆస్తిపై ఇంజంక్షన్ ఆర్డరు దావాను దాఖలు చేసియున్నారు. సదరు కోర్టువారు 3వ ప్రతివాది అయిన మీకు సమను పంపిన తీసుకోనందున పై కోర్టు వారు 3వ ప్రతివాది అయిన మీరు పై కోర్టు యందు హాజరు అగుటకు 18-12-2025 ఉ॥10:30 ని॥లకు వాయిదా వేసియున్నారు. పై దావాలో ఆక్షేపణలు ఉన్న యెడల స్వయముగా కానీ,వకీలు ద్వారా కానీ తెలుపు కొనవలెను. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వ మేరకు)

వాయిదా తేదీ : 18-12-2025
ఉ॥10:30 ని॥లకు

ఏ. జగదీష్ కుమార్,
వాదిపరం అడ్వకేటు,
కర్నూలు.
సెల్ నెంబర్ : 7386689999

మహారాజశ్రీ గౌరవనీయులైన 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టు, ఆదోని
E.P. No.151 of 2024 in A.A. No.1399/2020

Between:-
M/S Shriram Transport Finance Co. limited., Rep. by its GPA Holder Sri. G Murali. ...Decree Holder

Versus

Jdr No.1: P Subhan S/O Khasim, H No: H NO:1-46, Pulikonda Village, Pathikonda Mandal, Kurnool, (Dt), A.P.
Jdr No.2: Paramesh Malle S/O Balaram, H.NO: H NO:2-125, Devanakonda Village & Mandal, Kurnool, (Dt), A.P. ...Judgment Debtors

1 & 2 వ ప్రతివాదులకు ఆరడర్ 21 రూల్ 37 సి.పి .సి. నోటీసు :

పై నంబర్ అమలు అర్జీ (E.P.) లో వాది Dhr. అయిన శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారు 1,2 వ ప్రతివాదులైన (JDr.1 & 2) మీ పైనా ఆర్బిట్రేషన్స అవార్డును పొంది అవార్డు అమలు చేయమని కోరుతూ అమలు అర్జీ (E.P.) దాఖలు చేసి ఉన్నారు. పై అమలు అర్జీ నందు కోర్టువారు మీకు మీరున్న అడ్రసుకు order 21, Rule.37, నోటీసులు ఎన్నిసార్లు పంపంచిన ఉద్దేశపూర్వకంగా తీసుకోకుండా తిప్పి వెనుకకు పంపుతూ ఉన్నారు. కావునా పై అమలు అర్జీ నందు మీకు ఏమైనా ఆక్షేపణలు వునా ఎడలపై కోర్ట్ వారి యెదుట 12.12.2025 వ తేదీన ఉదయం 10:30 గంటలకు ఆదోని కోర్టు నందు హాజరై మీ ఆక్షేపనలు తెలుపుకోవలెను. లేని యెడల పై అమలు అర్జీ మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 12-12-2025

Sri. P Rajendra Prasad,
Sri. G. Uday Kumar Yadav
Dhr తరపు న్యాయవాదులు, ఆదోని.

మహారాజశ్రీ గౌరవనీయులైన 2వ అదనపు జిల్లా జడ్జి కోర్టు, ఆదోని
E.P. No.133 of 2022 in A.A. No.388/2012

Between:-
M/S Shriram Transport Finance Co. limited., Rep. by its GPA Holder Sri. G Murali. ...Decree Holder

Versus

Jdr No.1: Abdulla Hannikanth S/o Nabi Sab, H No: 5/53A, 5th street, Holagunda Village, & Mandal, Kurnool, (Dt), A.P.
Jdr No.2: Shabber Basha S/O H.Razak Sab, H.NO: 5/57, Holagunda-Village & Mandal, Kurnool, (Dt), A.P. ...Judgment Debtors

2 వ ప్రతివాదికి ఆర్డర్ 21 రూల్ 37 సి.పి .సి. నోటీసు :

పై నంబర్ అమలు అర్జీ (E.P.) లో వాది Dhr. అయిన శ్రీరామ్ ట్రాన్స్పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారు 1, 2 వ ప్రతివాదులైన (JDr.1 & 2) మీ పైనా ఆర్బిట్రేషన్ అవార్డును పొంది అవార్డు అమలు చేయమని కోరుతూ అమలు అర్జీ (E.P.) దాఖలు చేసి ఉన్నారు. పై అమలు అర్జీ నందు కోర్టువారు మీకు మీరున్న అడ్రసుకు order 21, Rule.37, నోటీసులు ఎన్నిసార్లు పంపించిన ఉద్దేశపూర్వకంగా తీసుకోకుండా తిప్పి వెనుకకు పంపుతూ ఉన్నారు. కావునా పై అమలు అర్జీ నందు మీకు ఏమైనా ఆక్షేపనలు వున్న ఎడల పై కోర్ట్ వారి యెదుట 21.11.2025 వ తేదీన ఉదయం 10:30 గంటలకు ఆదోని కోర్టు నందు హాజరై మీ ఆక్షేపనలు తెలుపు కోవలెను. లేని యెడల పై అమలు అర్జీ మీ పరోక్షమందు తీర్మానించబడునని తెలియజేయడమైనది.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 21-11-2025

Sri. B.Veeresh,
Sri. G. Uday Kumar Yadav
Dhr తరపు న్యాయవాదులు, ఆదోని.

CHANGE OF NAME

I, JAGATHAPPA BHEEMANNA (old name) S/o. J. Narasappa , resident of H. No: 3/102 sc colony peddakadabur village & mandal, of Kurnool dist. Andhra Pradesh - 518323 I have changed my name to **JAGATHAPPA BAVIGADDA BHEEMANNA** (new name) S/o. J. Narasappa.

IN THE COURT OF THE IIND ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT ADONI
O.S.No.279/2022.

Between:
Padegal Sridhar. ...Plaintiff
V/s
R.Lakshmikanth Reddy & another. ...Defendants

Summons to Gajula Sanjeeva Reddy (Defendant No.2)
S/o. Gajula Lakshmikanth Reddy, H.No.15/382, Victoriapet, Adoni.

Take notice that the above plaintiff has filed a suit for permanent injunction against you and the defendant No.1. Your appearance is necessary either to appear in person or through an Advocate before the above said court and answer the same, the said suit is posted to 10.12.2025 for your appearance. If you failed in appearing the matter may be decided ex-parte.

By order of the court

M.Yaseen Basha,
Advocate, Adoni,
Cell:7901558842

IN THE COURT OF THE HON'BLE IInd ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: KURNOOL
I.A.No.408/2024 IN O.S.No: 1064/2024

1. Pedda Devanna, S/o late Dasanna, Aged 52 Years, Hindu, Agriculture,
2. Chinna Devanna, S/o late Dasanna aged 49 Years, Hindu, Agriculture,
Both are residents of Ulchala Village, Kurnool Mandal, Kurnool District. ...Petitioners

Vs

1. K. Pyapili Ramana,
2. K.Srinivasulu
3. Kondapogula Lakshmi Devi, S/o eddulamala, Hindu, aged 35 years, agriculture, All are residents of Masa Masjid, Sunkesla Road, Kurnool. ...Respondents

NOTICE TO 3rd RESPONDENT

పై నెంబరు I.A.No.408/24 IN O.S.No.1064/2024 ను రెస్పాండెంట్స్ అయినా మీపై ఇంజంక్షన్ దావాను దాఖలు చేసియున్నారు. సదరు కోర్టు వారు 3వ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా నోటీసులు పంపిన తీసుకోనందున పై కోర్టు వారు 3వ రెస్పాండెంట్ అయిన మీరు 18-12-2025 ఉ॥10:30 ని॥లకు పై కోర్టు యందు హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల స్వయముగా కానీ వకీలు ద్వారా కానీ తెలుపు కొనవలెను. లేనియెడల మీ పరోక్షముగా తీర్మానించ బడును

(కోర్టు వారి ఉత్తర్వ మేరకు)

వాయిదా తేదీ : 18-12-2025
ఉ॥10:30 ని॥లకు

ఏ. జగదీష్ కుమార్,
అర్జీదారుపరం అడ్వకేటు,
కర్నూలు.
సెల్ నెంబర్ : 7386689999

IN THE COURT OF THE IVTH ADDL JR.CIVIL JUDGE : KURNOOL (P&E
O.S.NO.755/2023

K.Rangaswamy. ...Plaintiff
-Vs-
K.Bugganna and others. ...Defendants

ప్రతి వాదులకు దావా సమన్లు

1) కె.బుగ్గన్న తండ్రి కె.లక్ష్మన్న
ఇంటి నెం.85-265-ఎ, శరీన్‌గర్, కర్నూలు.
2) పెండెమ్ రాజేశ్వరమ్మ భర్త పి.ఎస్.జాన్,
ఇంటి నెం.45/203-ఎ61/2,
వెంకటరమణ కాలనీ, కర్నూలు.
3) డి.లక్ష్మీరెడ్డి తండ్రి దుద్దెకుంట పుల్లారెడ్డి,
ఇంటి నెం.620/57, 2వ ఎ.పి.ఎస్.పి.క్యాంప్, కర్నూలు

పై నెంబర్ దావాలో వాది ప్రతివాదుల పైన ఈ క్రింది అంశముల పైన దావా దాఖలు చేసినాడు.

(1) for declaration to declare the right, title over the plaint schedule plot to the plaintiff and for delivery of possession of the same to the plaintiff
2 (2) for permanent injunction restraining the 3rd defendant or his men from alienating the plaint schedule property to the third parties
(3) for mandatory injunction directing the 3rd defendant for the removal of the hut erected by him in the plaint schedule plot or
(4) Award costs of the suit,

ఇందులో 1 నుంచి 3 ప్రతివాదులు అయిన మీకు ఆక్షేపణల ఉన్న 29-12-2025వ తేదీన పగలు 10:30 గంటలకు హాజరై తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

షెడ్యూలు

Plot bearing No. 130-B to an extent of 1200 Sq. feet situated at Ward No.81, Krishna Priya Nagar, near Udyoga Nagar, Kallur Village within the territorial jurisdiction of Kurnool Municipal Corporation in Sy.No.535-B, 536 pyki to an extent Ac.23.39 cents of land in LP.No.46/86 approved as Krishna Priya Nagar, Kurnool Registration District, Sub-Registration District, Kallur with the following boundaries:
East: Plot No. 131-A
North:125-B
West: 130-A
South: 33' feet Road.

(కోర్టు వారు ఉత్తర్ల మేరకు)

శ్రీ వి.దేవపాల్,
శ్రీమతి ఆర్.కరుణ జ్యోతి,
వాదిపరం అడ్వకేట్లు, కర్నూలు.